
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 11 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 13.04.2025



# ఏ కుక్కైనా.. కుక్క కుక్కే...!

## పల్లా ఓ సిగ్గులేని వెదవ

- నా తల్లిపై పిచ్చి కుక్కలతో పోస్టులు పెట్టిస్తున్నాడు
- ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్సే
- 'సుప్రీం' తీర్పుకు నేను కట్టుబడి ఉంటా
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**మన చౌరాస్తాచ, జనగామ ప్రతినిధి :** 'కాపలా కుక్క.. బొచ్చు కుక్క.. పిచ్చి కుక్క.. ఏ కుక్కైనా.. కుక్క కుక్కే.. ఇక్కడున్న పిచ్చి కుక్కలకు.. ఈ బొచ్చు కుక్క ఒక లీడర్..' అంటూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరోసారి ఫైర్ అయ్యారు. 'నా తల్లిపై పిచ్చి కుక్కలతో పోస్టులు పెట్టిస్తున్న పల్లా.. ఆ పోస్టుల్లో నా పేరు తీసి నీ పేరు పెట్టుకొని చదువుకో..' అంటూ మండిపడ్డారు. 'పిచ్చి పిచ్చి పోస్టులు పెట్టే ఎవ్వరిని వదిలి పెట్టను. నా అనుచిత పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలి అంటున్నారు... ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల విషయం కోర్టులో ఉందని, సుప్రీం కోర్టు తీర్పుకు తాను కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 36 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బీఆర్ఎస్‌లోకి చేరానని గుర్తుచేశారు. ఈ విషయం రాజేశ్వర్ రెడ్డికి తెలియదా ప్రశ్నించారు. వేరే పార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కదా అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బీఆర్ఎస్సే అన్నారు. మీకు ఒక చట్టం వేరేవాళ్లకు ఒక చట్టమా అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. డాక్టర్ కడియం కావ్య బీ ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారు.. ఇది నిజమని నిరూపిస్తే మా పదవులకు రాజీనామా చేయడానికి తాము సిద్ధం అన్నారు. నిరూపించలేకపోతే పల్లా రాజీనామా చేస్తాడా అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ.800 కోట్లు కాదు కదా 8పైసలు కూడా తేలేదు అన్న పల్లా మరుసటి రోజే ఇవన్నీ తాము గతంలనే తేవాలని అనుకున్నాం.. కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంతకన్నా సిగ్గులేని మాటలు ఏమైనా ఉంటాయా అని ఎద్దేవ చేశారు. ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు పల్లా విశ్వ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేసినా, తన రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతో పట్టా చేయించినట్లు నిరూపిస్తే 'నీ ఇంట్లో గులాంగిరి చేస్తా.. లేదంటే నువ్వు నా ఇంట్లో గులాంగిరి చేయాలని సవాల్ విసిరినా.. ఆ వెదవ ఇంతవరకు స్పందించలేదు..' అని పల్లాపై ఘాటు విమర్శలు చేశారు. సమావేశంలో గ్రంథాలయ జిల్లా అధ్యక్షుడు మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర 4

### నీకు చీము, నెత్తురు ఉంటే

# రాజీనామా చెయ్

- బూతులు మాట్లాడే మొదటి రాజకీయ నాయకుడివి నువ్వే..
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియంపై జనగామ ఎమ్మెల్యే పల్లా ఫైర్



2 లో

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News

## నీకు చీము, నెత్తురు ఉంటే

# రాజీనామా చెయ్

- బూతులు మాట్లాడే మొదటి రాజకీయ నాయకుడివి నువ్వే..
- ఈ సంస్కృతి మన వరంగల్‌లో లేదు..
- కడియంపై పల్లా ఫైర్



**హనుమకొండ, మన చౌరాస్తా :** ‘నీకు చీము నెత్తురు ఉంటే.. సిగ్గు శరం ఉంటే.. వెంటనే ఎమ్మెల్యే పదవి రాజీనామా.. బూతులు మాట్లాడే మొదటి రాజకీయ నాయకుడి నువ్వే..’ అంటూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఫైర్ అయ్యారు. శనివారం హన్మకొండలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లా మాట్లాడారు. ‘నీకు సీట్ వచ్చిన తరువాత నేనే నా కార్‌లో ఎక్కించుకొని వచ్చిన.. నా ఇంట్లో మొత్తం 2 వేల మంది కార్యకర్తలతో భోజనం పెట్టి ఈ కడియంకి ఓటు వేయాలని చెప్పిన.. నేను మా కుటుంబం, మా కార్యకర్తలు, నాయకులు శ్రమించి నిన్ను గెలిపించిండ్రు.. ఇవాళ నాకు హక్కు లేదు.. మేం ఇష్టం వచ్చినట్లు చేస్తాం అంటే ఊరుకోం..? పార్లమెంట్ ఆమోదించిన చట్ట ప్రకారం వ్యక్తులుగా కాకుండా పార్టీలో 2/3వంతు ఉన్నట్లయితే పార్టీ మార వచ్చని చెబుతుంది. దాని ప్రకారం కేసీఆర్ గతంలో పార్టీలు మారిన వారిని ఆహ్వానించమే తప్పా ఎవరి ఇంటికి వెళ్లి కండువాలు వేయలేదు. 2004 నుంచి నిన్ను ఘన్ పూర్ ప్రజలు తిరస్కరించారు. గులాబీ మాట నీ నోటా ఎత్తనంత వరకు ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించిండ్రు..’ అంటూ కడియంపై ఘాటుగా విమర్శలు చేశారు. సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు ఉన్నారు.



# వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల, మన చౌరాస్తా :** వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయకుంటే బిజెపిపై యుద్ధం తప్పదని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. దేశంలో ముస్లిం మైనారిటీ ప్రజల హక్కులను కాలరాసే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటులో రాజ్యసభలో ఏకపక్షంగా ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం పట్టణంలోని అంగడి బజార్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై ముస్లిం సోదరులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ముస్లిం మైనారిటీల ప్రజలను వారి హక్కులను కాలరాస్తూ భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు, జాతి, మతం, కులం, లింగ బేధాలు లేకుండా చూడవలసిన ప్రభుత్వాలే మైనారిటీ ప్రజలను వారి ఆస్తులను టార్గెట్ చేసి ఉద్దేశపూర్వకంగా సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దేశంలోని పార్లమెంటులో ఏకపక్ష ధోరణితో వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును ఆమోదించడం చాలా అన్యాయమని అన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం, సెక్యులరిజం, సోషలిస్టు, లౌకిక వ్యవస్థకు విఘాతం అని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎంఏ ముఖీమ్, కార్యదర్శి ఎండి ఆదిల్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి,గూడెపు సుదర్శన్,  గోమవరపు నర్సయ్య, రాసూరి శ్రీనివాస్, మౌలానా, నవాజ్, ఎండీ.ఖాజా, నజీమ్, సబీర్, ఇమామ్, షాహీద్, సలీం, ఫహీం, హాజీ పాషా 50మంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ జ్ఞాన యాత్రను జయప్రదం చేయండి

**జనగామ, మన చౌరాస్తా :** అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం జనగామ పట్టణంలో జరిగే జ్ఞానయాత్రను జయప్రదం చేయాలని మహనీయుల ఉత్సవాల కమిటీ గౌరవ అధ్యక్షుడు మేడ శ్రీనివాస్, అధ్యక్షుడు పార్నంది వెంకటస్వామి, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, డాక్టర్ పి సుగుణాకర్ రాజు, డాక్టర్ గొల్లపల్లి కృష్ణ పిలుపునిచ్చారు. ఈనెల 14న జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు అంబేద్కర్ జ్ఞాన యాత్ర నిర్వహించనున్నట్టు తెలిపారు. రైల్వే స్టేషన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. కోలాటాలు, డప్పు వాయిద్యాలు, కులవృత్తులతో జరిగే ఈ యాత్రలో దళిత, గిరిజన. బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 14న అంబేద్కర్ చౌరస్తాలో ఉదయం 10 గంటలకు జరిగే అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం, ఉత్సవాల కమిటీ నాయకులు గిరిమల్లె రాజు, మల్లిగారి రాజు, కందుకూరి ప్రభాకర్, జైరిపోతుల కుమార్, జేరిపోతుల పరశురాములు, దూసరి ధనలక్ష్మి, పులి శేఖర్, శ్రీకాంత్, మచ్చ కుమార్, పానుగంటి చిరంజీవి, శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.



# వనజీవి రామయ్యకు ఘన నివాళి

**ఆత్మకూర్ (ఎం), మన చౌరాస్తా :** ప్రకృతి ప్రేమికులు పద్మశ్రీ వనజీవి రామయ్య మృతికి పలువురు పర్యావరణ ప్రేమికులు సంతాపం ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్  (ఎం) మండల కేంద్రంలో శనివారం ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా  వారు మాట్లాడుతూ తన జీవితంలో కోటికి పైగా మొక్కలు నాటి పచ్చదనానికి నిలువెత్తు రూపం అయిన పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం బాధాకరం అన్నారు. భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన, తాపత్రయం.. పల్లెలు, పట్టణాలు, రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని, వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమం లో పర్యావరణ, ప్రకృతి ప్రేమికులు నల్ల చంద్ర స్వామిమాదిగ, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నగేష్, కౌకుంట్ల మధు, సూదన్ రెడ్డి, పైళ్ల పద్మారెడ్డి, శ్రీధర్, కసరాబోయిన సత్తయ్య, బత్తిని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను శనివారం జనగామలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో  ఆవిష్కరించారు. బీఆర్ఎస్ జనగామ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల కళింగ రాజు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జరిగే భారీ బహిరంగ సభకు రైతులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, విద్యావేత్తలు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బల్దే సిద్ధిలింగం, మాజీ రైతు కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తేజావత్ వినో వినోద్, తేల్జేరు ఉప్పలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గుండ్లపల్లి రవి, షాట్ల డైనల్, వంటేరు శ్రీనివాస్ రెడ్డి, సలేంద్ర కొమురయ్య, మైస గౌడ్, అజ్మీర కుమార్, అజ్మీర్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బహుజన కవిసమ్మేళనం

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అంబేద్కర్ అందరివాడు బహుజన కవిసమ్మేళనం' ఘనంగా జరిగింది. శనివారం రాత్రి జనగామ స్కాలర్ గ్రామర్ స్కూల్‌లో జరిగిన సమ్మేళనానికి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జనగామ శాఖ అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిలుగా సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ సాధిక్ అలీ, ప్రముఖ గైనకాలంజిస్ట్ డాక్టర్ ప్రీతి దయాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కవులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జనగామ రచయితల సంఘం, కవులు కళాకారుల ఐక్యవేదిక, కవి హృదయం సాహిత్య వేదిక, శ్రీశ్రీ కళావేదిక సమన్వయంతో నాలుగు ఆవృతలుగా జరిగిన కవి సమ్మేళనానికి జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, సాంబరాజు యాదగిరి, అయిలా సోమనర్సింహా చారి, అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి సాధిక్ అలీ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కవిత గానం చేసిన కవులకు ఆత్మీయ సత్కారం, అంబేద్కర్ జీవిత విశేషాల పుస్తకం అందజేశారు.ఈ సమ్మేళనంలో లగిశెట్టి ప్రభాకర్, కొలిపాక బాలయ్య, పానుగంటి రామమూర్తి, మసురం రాజేంద్ర ప్రసాద్, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, చిలుమోజు సాయికిరణ్, రేణుకుంట్ల మురళి, అంకాల సోమయ్య, ఎలే సరిత, దీగోజు శ్రీలక్ష్మి, రేగోటి ఉషారాణి, రంగరాజు ప్రసాద్, గుండె కనకయ్య, నిమ్మ రాంరెడ్డి, గూటం రమేష్, నిమ్మ జయపాల్ రెడ్డి,మామిళ్ల అంజయ్య, తోలుపునూరి రామచంద్రం, మహమ్మద్ అఫ్జల్, మారోజు రాజేశ్వర్, జోగు సుదర్శన్, కన్నారపు పరుశురాములు, రాగల్ల శ్రీహరి కవిత గానం చేశారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ ధ్యేయం

- **ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం**

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమనికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి మద్దతు ధర అందించడంతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. సన్నాలకు రూ.2,320, దొడ్డు రకానికి రూ.2,300ల మద్దతు ధర అందిస్తున్నట్లు వెల్లడించారు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు రూ.500 బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని తెలిపారు. సిరిపురం గ్రామంలో తాగునీటి సమస్య ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందని, వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తామన్నారు. జనగామ నుండి జీడికల్ రోడ్డు జూన్ లోగా పూర్తి చెస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), మాజీ జడ్పీటీసీసీ గుడివంశీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# కేంద్ర పథకాలను వివరించాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామాల్లో వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేజీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 'గావ్ చలో.. బస్తి చలో' కార్యక్రమంలో భాగంగా శనివారం సంజీవులు గౌడ్ ఇతర ముఖ్య నాయకులతో చుంచనకోట, ముస్త్యాల, కొత్త దొమ్మాట, పాత దొమ్మట, చిట్యాల, రాంపూర్ గ్రామాల్లో పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో నడుస్తున్నటువంటి అంగన్‌వాడీ కేంద్రాలు, కేంద్ర ప్రభుత్వం నిధులతో ఏర్పాటు చేసి సిసి రోడ్లు, శ్మశాన వాటికలు, డంపింగ్ కేంద్రాలు, రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం సంజీవులు గౌడ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల్లో బీజేపీ పార్టీని గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముచ్చెంతుల సిద్ధారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కురారం బాల్ నరసయ్య, నాయకులు మడికొండ శ్రీనివాస్, భాను చందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్నబోయిన అనిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు మాచర్ల ప్రవీణ్ గౌడ్, నాయకులు కాల్వ మహేష్, గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వినయ్, లక్ష్మారెడ్డి, గుంటి రాములు, జంగని రాజు, డబ్బటి హరికుమార్, శ్రీనివాస్, కనకయ్య, చెవిటి సిద్ధులు, పండుగ అశోక్, మహేష్ పాల్గొన్నారు.



# కళాశాల బంద్ విజయవంతం

**జనగామ, మన చౌరాస్తా :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జనగామ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన కళాశాల బంద్ విజయవంతం అయ్యింది. శనివారం పట్టణంలోని కాలేజీలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాయి. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్లను విడుదల చేయాలని కొన్ని రోజులుగా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించినా.. ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం అన్నారు. అందుకే బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. బంద్‌కు సహకరించిన కాలేజీ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీజీవీపీ జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్, పట్టణ కార్యదర్శి కాగితాల అజయ్, దినేష్ సాయి, అఫ్రోచ్, వినయ్, ఈశ్వర్ పాల్గొన్నారు.





# జై శ్రీరాం.. జై జై శ్రీరాం



## జనగామలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**జనగామ, మన చౌరాస్తా :** హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో శనివారం రాత్రి హనుమాన్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక రథంపై హనుమంతుడి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి కోలాటాలు, డబ్బు చప్పులు, డీజే పాటలతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సొడ రమేశ్, హిందూ సంఘాల నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, మోహనకృష్ణ భార్గవ్, శివరాజ్ యాదవ్, హరిశ్చంద్ర గుప్తా, పిట్టల సత్యం, అనంతుల ఆంజనేయులు, హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



